జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 15
డిసెంబర్ 2024



## పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి





# ప్రభుత్వ హాస్టళ్ల దుస్థితికి బీఆర్ఎస్సే కారణం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి కొన్ని నెలల మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయి

“గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్ల మెనూ ఛార్జీలను పట్టించుకోలేదు

అదే పెద్దలు నేడు పాఠశాలలు సందర్శించి భోజనం బాగోలేదంటూ ఆరోపణలు చేస్తున్నారు.

**ఖమ్మం**

తెలంగాణ ప్రభుత్వ హాస్టళ్ల పెండింగ్ మెస్ ఛార్జీలన్నీ మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి కొన్ని నెలల మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని భట్టి చెప్పారు. ప్రస్తుతం అన్నీ బిల్లులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పిల్లల ఆహారంలో ఎక్కడా కల్తీ ఉండకూడదని, నాణ్యత లోపించినట్లు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పొరపాటున తేడా వచ్చినా సహించేది లేదని, ఉపేక్షించే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బోనకల్‌లోని ప్రభుత్వ హాస్టల్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. “గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్ల మెనూ ఛార్జీలను పట్టించుకోలేదు. అదే పెద్దలు నేడు పాఠశాలలు సందర్శించి భోజనం బాగోలేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. వారికి కనీసం సిగ్గు అనిపించడం లేదు. పాఠశాలలు, హాస్టళ్లు ఈ విధంగా కావడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కారణం కాదా?. మీ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు చేయడం లేదు. బాధ్యతగా అంకిత భావంతో పని చేస్తున్నాం. మేము మాటలు చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపిస్తాం. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ కోసం పాటుపడుతున్నాం. అందుకే అన్నీ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు బలమైన ఆహారం అందించేందుకు నిర్ణయించాం. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఒకే రకమైన డైట్ - మిగతా3లో

## ఎస్సీ వర్గీకరణతో అన్ని కులాలకు న్యాయం జరగాలి




వర్గీకరణతో ఎస్సీలోని అన్ని కులాలకు న్యాయం జరగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ...


**ఎస్సీ లోని 59 ఉప కులాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**జిల్లా యూనిట్ గా కల్పించే ఉద్యోగాలలో జిల్లా జనాభా దామషా ప్రకారమే రిజర్వేషన్ల శాతం అమలు చేయాలి**

**విలేకరుల సమావేశంలో టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ సోమచంద్రశేఖర్**

## కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో దుర్భర దయనీయ పరిస్థితులు

- సంక్షేమ పథకాల అమలుపై మంత్రి పొంగులేటి షాకింగ్ కామెంట్స్
- పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారు



**ఖమ్మం**

కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో దుర్భర దయనీయ పరిస్థితులు ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారని అన్నారు. సరైన భోజనం పెట్టలేదు దయనీయ స్థితిలో పేద పిల్లలు అవస్థలు పడ్డారని అన్నారు. ఈ పరిస్థితి చూసి చలించిన ముఖ్యమంత్రి-

మిగతా3లో

## ప్రభుత్వ హాస్టళ్ల దుస్థితికి బీఆర్ఎస్సే కారణం

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ మేరకు బలమైన ఆహారం అందించేందుకు వైద్య నిపుణులతో డైట్ ప్లాన్ చేశాం. 40 శాతం మేర డైట్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. 8వ తరగతి వారికి రూ.1,540, ఇంటర్, పీజీ వారికి రూ.2,100కు పెంచాం. విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలను సైతం 200 శాతం పెంచాం. ఏడో తరగతి వారికి రూ.175లు, 8వ తరగతి, ఆపై చదివే వారికి రూ.75 నుంచి రూ.275కు పెంచాం. చివరికి హెయిర్ కటింగ్ ఛార్జీలూ పెంచాం. రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ పెంచుతున్నాం. రెసిడెన్షియల్ పాఠశాలలకే కాదు, మాములు హాస్టళ్లకూ పెంచాం. అన్నీ గురుకులాలు, హాస్టళ్లకు శాశ్వత భవనాల నిర్మాణం చేస్తున్నాం. ప్రపంచంతో పోటీ పడే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.5 వేల కోట్లతో నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వం వసతి గృహాల నిర్మాణాలకు రూ.70 కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తోందని" చెప్పారు. కాగా, నేడు రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ హాస్టళ్లను సందర్శిస్తున్నారు. మెస్ ఛార్జీలు రిలీజ్ చేయడం, నూతన డైట్ ప్రవేశ పెట్టడంతో హాస్టళ్లన్నీ తిరుగుతూ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారు.

## మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్.**

**మేడిపల్లి :** జల్పల్లి ఫామ్ హౌస్ లో టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై జరిగిన దాడి ఘటనలో సినీనటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నోముల నరసింహారెడ్డి,చింతకింది లక్ష్మీపతి మాట్లాడుతూ సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న మీడియా జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. గత కొంతకాలంగా మంచు కుటుంబంలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించుకోవాలి కానీ వార్త వెళ్లిన వారిపై దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించిన,దాడులకు పాల్పడిన వారి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకువచ్చి అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్గం మహేశ్, నీలగిరి ప్రవీణ్ రావు,మామిడి ఆంజనేయులు,బక్కురి నరేశ్, వెల్మలపల్లి చిరంజీవి,కుందారపు ప్రభాకర్,ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు

## మహేంద్ర హిల్స్ గురుకులంలో మంత్రి ఉత్తమ్ కుమార్

**సికింద్రాబాద్..** మహేంద్ర హిల్స్ లోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు.అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 25 లక్షల రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును బంగారు మాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా

# కామన్ డైట్ కార్యక్రమం అమలు

**జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**విద్యార్థులకు,తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు**

**40% డైట్, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది**

**జగిత్యాల, పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ భోజనం**



**జగిత్యాల, డిసెంబర్ 14:** రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని తాటిపెల్లి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జగిత్యాల భవాని నగర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) పాటు పెద్దాపూర్ గురుకుల పాఠశాల కలెక్టర్ గారు పాల్గొన్నారు.

అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నేటి నుండి నూతన డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది. నేటి నుండి అమల్లోకి వచ్చిందని. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేసారని తెలిపారు. అలాగే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు ..వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్, మెట్ పెల్లి ఆర్డీవో, శ్రీనివాస్, తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం గురుకుల ప్రతిభ పాఠశాలలో నూతన మెస్ మెనూ ఆవిష్కరించిన తాతా రఘురాం








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రఘునాథపాలెం మండల పరిధిలోని స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా ఉమ్మడి డైట్ మెనూ ఆవిష్కరణ కార్యక్రమం  కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన ఘనంగా జరిపారు.  ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘునాథపాలెం సింగిల్ విండో చైర్మన్ తాతా రఘురాం హాజరై  నూతన మెనూ ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, గౌరవ అతిథిగా మండల  ప్రత్యేక అధికారి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథి రఘురాం మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టల్లో డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జిలను ప్రభుత్వం పెంచడం పేద మధ్య తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువును కొనసాగించవచ్చు అని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తర్వాత మండల తహసీల్దార్ లూథర్ విల్సన్  మాట్లాడుతూ నాణ్యమైన భోజనం నాణ్యమైన సరుకుల ద్వారా అందించడం సులభమని అందుకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంపు హర్షణీయమని ఎప్పటికప్పుడు మంచి నాణ్యంగా ఉండేటట్లు  భోజనం అందించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరపాలని ఆకాంక్షించారు. మండల ప్రత్యేక అధికారి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రిన్సిపాల్ ,డిప్యూటీ వార్డెన్ మరియు బోధన సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో  విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా డైట్ మెనూ  అమలుపరచాలని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి, వైస్ ప్రిన్సిపాల్ మిట్టపల్లి నరసింహారావు, మాలోత్ శ్రీనివాస్ ప్రసంగించి ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వచ్చిన అతిధులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.  సభ ముగిసిన తర్వాత అందరూ సహ ఫంక్తి భోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని  విజయవంతం చేశారు.

# పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకిత  భావంతో పనిచేయాలి






**-మంత్రి తుమ్మల.**

**-విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి...తుమ్మల.**

**సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ మహాసభలు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఏర్పడిన ఏడాదిలోనే డీఎస్సీ ద్వారా 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, 30 వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు ప్రక్రియ చేపట్టినామని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఏ మారుమూల గ్రామం చూసినా,పాఠశాల, ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయండి... డాక్టర్ మట్టా

**సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.**




ఈనెల 17న జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మాట్టా దయానంద్ విజయకుమార్ శనివారం క్రిస్మస్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగే సెమీ క్రిస్మస్ వేడుకలకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ సిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,రఫీ, గండ్ర విజయసారధి రెడ్డి, కార్యవర్గ సభ్యులు మధ్యలో వేణుగోపాల్,బేతంపూడి వరప్రసాద్, శ్యామ్ సన్,రవి కిరణ్ పాల్ ,ఏసు పాదం, మాథ్యూస్, అలవాల కరుణాకర్ పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

**-మంత్రి పొంగులేటి.**

**కారేపల్లి, డిసెంబర్ 15, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి కి చెందిన నూకల అనంతమ్మ కి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నది. ఆమే వైద్యానికి డబ్బులు లేక అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నది. ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డుకు చెందిన  ఉప్పు సాయిరాం కు అనంతమ్మ కుటుంబ సభ్యులు ఈ సమాచారం ఇవ్వటంతో వెంటనే మంత్రి పొంగులేటికి అనంతమ్మ ఆరోగ్య కుటుంబ పరిస్థితిని సాయిరాం వివరించారు. వెంటనే  స్పందించిన మంత్రి యుద్ధప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఐదు లక్షల  ఎల్ ఓ సి ఇప్పించడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్యం కోసం పాటు పడే గొప్ప మనసున్న మంత్రి పొంగులేటికి రుణపడి ఉంటామని బాధితురాలు పేర్కొన్నారు.

# విద్యకు పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి....డాక్టర్ మట్టా.

**-హాస్టల్లో నూతన మెనూ ను ప్రారంభించిన డాక్టర్ మట్టా.**



**సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు అభివృద్ధి చెందింది ఎందుకు,విద్యపై పెద్దపీట వేసి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా నూతనంగా డైట్ మెనూ అమలు చేశారు. ఈ నూతన డైట్ మెనూను కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం గిరిజన సంక్షేమ బాలుర గృహంలో ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత విద్యా, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించారని, విద్యార్థులు ఉషకాహారంతో కూడిన మెనూ,మెస్ ఛార్జీలు పెంచడం పట్ల విద్యార్థులకు లక్ష్యంతో చదువుకొని, ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. నియోజకవర్గంలోని ఎప్పటికప్పుడు అన్ని వసతి గృహాలను తనిఖీ చేస్తున్నామని,విద్యార్థులకు ఎటువంటి లోటు రానియకుండా చూస్తున్నామని, ఇంకా అభివృద్ధి చేసేందుకు సాధ్యమైనంత కృషి చేస్తామని అన్నారు. వసతి గృహాలులో తయారుచేసిన భోజన పదార్థాలను ఆయన రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి,మట్టా చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,కొప్పుల నరేందర్ రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు,హస్టల్ సిబ్బంది ఉన్నారు.

## మిషికాస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

**-క్యాలెండర్ ఆవిష్కరణ.**




**కారేపల్లి,డిసెంబర్ 14,ప్రజా జ్యోతి:**

తన కుటుంబ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన మిషికాస్ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ను నిర్వాహకులు వాంకుడోత్ ప్రవీణ్ పర్యవేక్షణలో శనివారం మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్, రియల్ ఎస్టేట్ వ్యాపారి మదగాని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్స్ ప్రవీణ్ కుమార్,కృష్ణ లు మాట్లాడుతూ తన కుమార్తె అయిన మిషిక పుట్టినరోజు సందర్భంగా ఈ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మా తండ్రి కీర్తిశేషులు వాంకుడోత్ గొబ్రియా చిరకాల వాంఛ అయిన తనకున్న దానిలో కష్టాల్లో ఉన్న వారికి తన వంతు సహకారం చేయాలని సంకల్పంతో ముందుకు సాగిన తన మృతి చెందారన్నారు.తండ్రి ఆశయాల కలుగునంగా తమ మొత్తం కుటుంబం సంపాదనలో కొంత భాగం ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవడమే కాకుండా ఆర్థిక సాయం అందజేయడంతో పాటు విద్యకు తమ సహకారాన్ని అందిస్తున్నామన్నారు.ఇది కేవలం నా కుటుంబ సభ్యుల అబీష్టం మేరకే నిర్వహిస్తున్నామని దీనికి అనుగుణంగానే ముందుకు కొనసాగుతున్నట్టు తెలిపారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని కొత్త తండా గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ విద్యార్థిని చదువులకొరకు ప్రతి సంవత్సరం 40 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సంగీత,సుభద్ర,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చాలి

**-ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి.**



**కారేపల్లి, డిసెంబర్ 14, ప్రజాజ్యోతి :**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు వినతిపత్రం అందజేశారు. 108 ప్రారంభానికి కారేపల్లి పీహెచ్‌సీకి వచ్చిన ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 108 వాహనం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యే చొరవతో సాధించుకోవటం జరిగిందన్నారు. 70 వేల జనాభా ఉన్న కారేపల్లి మండలంలో 50 పడకల ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందని భూక్యా వీరభద్రం వైరా ఎమ్మెల్యేకు వివరించారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చుచేసి 24 గంటల వైద్యం అందించాలని కోరారు. మాణిక్యారం, చీమలపాడు ప్రాంతాలలో పీహెచ్‌సీలు ఏర్పాటు, పల్లెదవాఖానాలలో శాశ్వత వైద్యులు నియామకం, అన్ని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కారేపల్లికి 50 పడకల ఆసుపత్రికి అవసరమని దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తానన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు కొండెబోయిన ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఉజ్వల భవిషత్తె కాంగ్రెస్ ధ్యేయం





**-ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్.**

**-108 ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే .**

**-కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.**

**కారేపల్లి,డిసెంబర్ 14,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శనివారం విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 ను లాంచనంగా జండా ఊపి ప్రారంభించారు. సింగరేణి మండలం లో ఆరోగ్య అత్యవసర సేవల కొరకు ఖమ్మం ప్రధాన హాస్పటల్ కు పేషంటు వెళ్లాలంటే ఎలాంటి సౌకర్యం లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి మండల అధికారులు, నాయకులు ఈ సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా అధికారులతో, రాష్ట్ర మంత్రుల తో చర్చించి మండలానికి 108 అంబులెన్స్ ను మంజూరు చేయించారు. మంజూరు చేయించిన వాహనాన్ని శనివారం ఆయన చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు.దీంతో మండల ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 108 సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకి స్థానికులు అభినందనలు తెలిపారు.అనంతరం వైఎస్ఎన్ గార్డెన్ లో మండల తాసిల్దార్ అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను (84 చెక్కులకు గాను 84,9744 రూ) లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని,మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం,మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి,నూతన డైట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు,తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని,విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష



పడుతుందని అన్నారు.పిల్లలకు అందించే పౌష్టికాహారం,పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తుంటే, విపక్షాలు తెలంగాణ అభివృద్ధిపై,ఓర్వలేని తనాన్ని చూపిస్తుందని అన్నారు.ప్రభుత్వంపై భారం పడినప్పటికీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో ఎలాంటి అలసత్వం చూపని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రప్రకాష్,సొసైటీ చైర్మన్ దగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకుల ఇమ్మడి తిరుపతిరావు, బానోతు దేవల నాయక్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్,కిసాన్ కేత్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,కో ఆప్షన్ సభ్యులు హనీఫ్,ఎస్టీ సెల్ నాయకులు గోపాల్, నాయకులు దరావత్ వినోద్,మల్లెల నాగేశ్వరరావు,ఎండి యాకూబ్ అలీ,నాగండ్ల జగన్, గుగులోతుభీముడు, భానుతు హీల్, తోటకూరి రాంబాబు,తొగర శీను,మేదరి రాజా, సిపిఎం నాయకులు భూక్య వీరభద్రం, కొండే బోయిన నాగేశ్వరరావు, కె. నరేంద్ర, సీఐ బి.తిరుపతిరెడ్డి, డాక్టర్ బి. సురేష్ , డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, గిర్దావర్లు నరసింహారావు, జార్జి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువే అభివృద్ధికి మూలం..డాక్టర్ మట్టా.



**-విద్యార్థులతో సహ పంక్తి భోజనంలో పాల్గొన్న మట్టా.**




**సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.**

చదువే అభివృద్ధికి మూలం, లక్ష్యంతో విద్యార్థులు చదివి, అభివృద్ధి చెందాలని రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో గల గిరిజన హాస్టల్ లో ఆయన పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం తయారు చేశారా,నాణ్యత వంటివి పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోపే ,విద్యపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచారని, నూతన మెనూ ఏర్పాటు చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి మూలం అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మీ చదువుల ద్వారా సమాజానికి,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో కూర్చుని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు,రఫీ,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గంద్ర విజయ సారధి రెడ్డి, ఉపాధ్యాయులు,వార్డెన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెంచిన కామన్ డైట్ చార్జీలతో పిల్లల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి**
**-విద్యార్థినులు అవకాశాలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలి జిల్లా కలెక్టర్**
**-ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కామన్ డైట్ చార్జీల వలన పిల్లల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఉన్న సదుపాయాలను వినియోగిస్తూ విద్యార్థినులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాక్షించారు.

శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం తనికెళ్ల లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను సందర్శించారు. కలెక్టర్ కు స్కాడ్స్ విద్యార్థులు స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెనూను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. రెసిడెన్షియల్ కాలేజ్ తిరిగి వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, లైబ్రరీ, డార్మెటరీ, వంటగది, డైనింగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్దులు వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. కావలసిన వసతులు, సౌకర్యాల పై ఆరాతీసారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులకు, తల్లిదండ్రులకు భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,వసతి గృహంలో పెంచిన కామన్ డైట్ చార్జ వలన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురికి సహాయం అందించి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్తితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసి ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ప్రతిరోజు మనకు అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఎలా దాటుతామనే అంశంలో విజేత ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ యం.నవ్య, ఐక్యూఏసి కో-అడినేటర్ కె.పి. ఐశ్వర్య, సిజిసి కో-అడినేటర్ బి. రాజేశ్వరి, కె. చంద్రయ్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరక, మానసికంగా ఎదుగుతారు





**-పోలీస్ కమీషనర్ సునీల్ దత్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం గొల్లగూడెం రోడ్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పచ్చళ్ళు, సరుకులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లల సౌకర్యాలను అదే విధంగా విద్యా బోధన గురించి సిపి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, అనవసరమైన ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయకూడదని, మన ఫోన్, బ్యాంక్ అకౌంట్ సైబర్ నేరుగాళ్ళకి చిక్కుతుందని దాని ద్వారా మన అకౌంట్ లో వచ్చే డబ్బులు పోతాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు నిరంతరం 24/7 రోజులు మీ సేవలో ఉంటారని, ఎవరికైనా ఆపద కలిగితే డయల్ 100, సైబర్ నేరాలకు1930 కు ఫోన్ చేయాలని సిపి తెలిపారు. మాదకద్రవాల వాడకం వలన జరిగి నష్టాలను గురించి వివరిస్తూ, భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ మహిళా స్కూల్, కాలేజీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సీతామాలక్ష్మి, అర్బన్ సీఐ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ

**-నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్**




రఘునాథపాలెం ప్రజా జ్యోతి

రాఘునాథపాలెం మండలంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో చిమ్మపూడి గ్రామ అధ్యక్షులు జోనబోయిన పాపయ్య కుమారుడు జోనబోయిన వెంకటేష్ ప్రేమ విఫలం చెంది ఆత్యహత్య చేసుకోవడంతో మృతిని నివాసానికి చేరుకొని కుటుంబాన్ని ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంకటేష్ మృతి తీవ్ర దిగ్రాంతికి గురి చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నేటి యువత ఓటమికి కుంగిగిపోవద్దని గుండె ధైర్యంతో ముందుకు పోవాలని సూచించారు.తల్లి దండ్రులకు మీ మీదే ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తూ ఉంటారని కడుపుకోతకు కారణం కాకూడదని తెలియజేశారు. వెంకటేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని వెంకటేష్ మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటని తెలిపారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా కోటపాడు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న భూపతిరావ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# శిరిడీలో మహా అన్నదానం





పెనుబల్లి, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలానికి చెందిన సాయి భక్తులు శనివారం మహారాష్ట్రలోని శిరిడీలో జరుగుతున్న దత్త జయంతి ఉత్సవాల్లో భాగంగా షిరిడి పుణ్యక్షేత్రంలో సాయి విశాఖ వసతి గృహంలో మహా అన్నదాన కార్యక్రమాన్నిఏర్పాటు చేసినారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని గోదా సీతారాములు మంగమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు గోదా శ్రీనివాసరావు మరియు పులిచర్ల నరసింహారావు, వెంకట పద్మా దంపతులు బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన మరీదు గోపి స్వామి, పెనుబల్లి మాజీసర్పంచ్ తేజావత్ తావు నాయక్, నమస్తే తెలంగాణ విలేఖరు అబ్దుల్ సలీం, వంగ రాములు జ్ఞాపకార్థం వారి కుమారులు మాధవరపు కొండలు, తాళ్లపెంట మాజీ ఎంపీటీసీ కళ్యాణపు జయ కలిసి సంయుక్తంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది సాయి భక్తులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో నూతన కామన్ డైట్ చార్ట్ ఆవిష్కరణ




పాలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన కామన్ డైట్ మెనూ ను శనివారం కూసుమంచి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో లాంఛనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శేఖర్ బాబు కొత్త కామన్ డైట్ కు సంబంధించిన ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రస్తుతం ఉన్న డైట్ చార్జీలను 40 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, దీని ప్రకారం విద్యార్థులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి అనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహం అధికారి జి వినోద, విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు .అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# సాంఘిక సంక్షేమ పాఠశాలలో గురుకుల బాట

-ముఖ్య అతిథులు ఆర్డీవో రాజేంద్ర గౌడ్,ఏపిడిపిఓ రత్తమ్మ ,మార్క్ పేడ్ మేనేజర్ పి.సునీత




కల్లూరు డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు తెలంగాణ ప్రభుత్వం మెస్, కాస్మటిక్ చార్జీలు పెంచడంతో తల్లిదండ్రులు,విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం పెంచిన మెస్,కాస్మటిక్ చార్జీలు పోస్టర్ ను తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ చే ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న పలు సమస్యల గురించి ఆర్డీవో కి పేరెంట్స్ కమిటీ వివరించడం జరిగింది.డాల్మెంటరీ, లెట్రిన్ బాత్రూంలను,డైనింగ్ హాల్, స్కూల్ భవనాలను పరిశీలించడం జరిగింది.విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, కోతుల వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారని ఆర్డీవో కి తెలపడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.తల్లిదండ్రుల సమావేశంలో ఆటపాటలతో ఆనందంతో సహపంక్తి భోజనం పిల్లలతో కలిసి ఓ పండగ వాతావరణంల జరిగింది.ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్,ఏపిడిపిఓ డి రత్తమ్మ,మార్క్ ఫెడ్ మేనేజర్ పి సునీత,ఇన్చార్జి ప్రిన్సిపల్ బి కనకదుర్గ,తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కొలికపోగు శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు లో సిపిఎం కు పూర్వవైభం తీసుకువస్తాం

-ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాం.
-మహాసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేస్తాం.
-విలేకరుల సమావేశంలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్.



పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గంలో గతంలో బలమైన పార్టీగా ఉందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ సిపిఎం తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ,ఆ పూర్వ వైభవాన్ని రానున్న రోజులో పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి మళ్ళీ పూర్వవైభం తీసుకు రావడానికి కృషి చేస్తానని సిపిఎం పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో సుమారు 270 గ్రామాలు ఉన్నాయని అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని. రానున్న రోజుల్లో ప్రజాసమస్యలను,ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ ప్రాంతాలలో సమస్యలపై పోరాటాలు నిర్వహించి, ఆయా గ్రామాలలో పార్టీ నిర్మాణానికి ప్రయత్నం చేస్తామని, అలాగే గతంలో దళితవాడల అభివృద్ధికై తమ్మినేని వీరభద్రం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు. దళిత, గిరిజన వాడల్లో సిపిఎం పార్టీ నిర్మాణానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.పాలేరు, వైరా, సత్తుపల్లి, మధిర, ఖమ్మం డివిజన్ లో కమిటీలను ఏర్పాటు చేస్తామని, పార్టీ మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేస్తానని కృషి చేస్తామని తెలిపారు. ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలే ఏజెండాగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అలాగే నిరంతరం ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రజా పోరాటాల్లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించి, ప్రజలను చైతన్య పరచటమే కమ్యూనిస్టు పార్టీ యొక్క ముఖ్య లక్షమని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ప్రజా ఉద్యమ నిర్మించి పనిచేస్తామని తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు,ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,పాలేరు డివిజన్ నాయకులు మల్లెల సన్మానరావు యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మూడు గన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి



-కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి



పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కచ్చితంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని కూసుమంచి మండల అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి ఐకేపీ సిబ్బంది సూచించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. తూర్పాలు పోసే విషయంలో రైతులు ఏఓతో మాట్లాడారు. కచ్చితంగా ధాన్యం తూర్పాలు పట్టాల్సిందేనని తెలిపారు. గ్రేడ్ మ్యాచర్ 17 వచ్చిన ధాన్యంను కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు సహకరిస్తే త్వరగా కొనుగోలు పూర్తి చేస్తామని హామి నిచ్చారు. అలాగే ఇప్పటి వరకు జీళ్ళచెరువు కొనుగోలు కేంద్రం నుంచి 3673క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకో 5వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, నాయకులు పెంద్ర అంజయ్య, పోటు లెనిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, గోపి లక్ష్మయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, రైతులు సీతారాములు, నాగేశ్వరరావు, అంబాల శ్రీను, సత్యనారాయణ, ఐకేపీ గ్రామ దీపికా కత్తి నాగమణి, సిబ్బంది రజని, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 108 ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్

పెనుబల్లి, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి):





పెనుబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు శనివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నూతన 108 ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి, కల్లూరు ఏయంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, కల్లూరు ఏఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, కీసర శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్ గౌడ్, పసుమర్తి విశ్వనాథం, చీకటి రామారావు, ఈడ కమలాకర్ రావు, అలుగోజు చిన్నస్వామి, గోదా చెన్నారావు, కాటినేని చెన్నకేశవులు, మల్లెల రాజా, పోతురాజు కిషోర్, గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్.యస్.యు.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు



**-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి**

**-40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం**

**-5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం**

**-తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి**



**పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి**

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో శనివారం జరిగిన కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు.



ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు.ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు.విద్యార్థుల పట్ల ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు.అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న.. మువ్వా విజయబాబు.

**సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని, రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, ఆ తిరుమలేశ్వరుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆయన వెంట ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉన్నారు.



# బాధితుడికి నిత్యావసర సరుకులు వితరణ



**కారేపల్లి, డిసెంబరు 14,ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద రామారావు ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కారేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు sk గౌసుద్దీన్ రామారావు ఇంటికెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించి కొన్ని నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహిద్ ఖలీల్ ఖాన్, సద్దాం హుస్సేన్, సోను ఫిరోజ్ ఖాన్, శ్రీనివాస్, గౌడ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండా ఉత్తరారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సంభాని



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14, ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని బీరోలు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండా ఉత్తరారెడ్డి దశ దిన కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరై ఉత్తరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కోక్కిరేణి గ్రామానికి చెందిన మండల ఎంపీపీ ఉడుగు రామయ్య దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం తిమ్మక్కపేట గ్రామానికి చెందిన ఉపేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరారెడ్డి కుటుంబ సభ్యులు గుండ రఘురాం రెడ్డి, గుండా శ్రీనివాస్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది గుండా కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఐక్యరాజ్యసమితి మాజీ రాయబారి కంచర్ల ధర్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, మాల మహానాడు జిల్లా నాయకులు కమటం లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు పేరం వీరభద్రం, పానుగంటి నరేష్ రెడ్డి, కొత్తపల్లి వెంకటరెడ్డి, మట్టపల్లి చంద్రారెడ్డి, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, కీసర సంకీర్త రెడ్డి, మొహ్మద్ హాపీజ్. షేక్. కరీం. ఉపేందర్. సుదర్శన్. నజీర్ నగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండలంలో 21.14 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

-మధిర నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



బోనకల్ మండలంలో 21 కోట్ల 14 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో బోనకల్ మండలం రావినూతల గ్రామంలో 20 లక్షలతో, గోవిందాపురం గ్రామంలో సి.ఆర్.ఆర్. నిధులతో గోవిందాపురం నుండి పాతర్లపాడు రోడ్డు బ్రాంచ్ కెనాల్ వరకు 4 కోట్ల 60 లక్షలతో, గోవిందాపురం నుండి పాతార్లపాడు రోడ్డు నుండి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వరకు 2 కోట్ల 30 లక్షలతో, గార్లపాడు- రామాపురం పి.ఆర్. రోడ్డు నుండి పాతర్లపాడు గోవిందాపురం పి.ఆర్. రోడ్డు వరకు 6 కోట్ల 70 లక్షలతో, గోవిందాపురం నుండి తూటికుంట్ల రోడ్డు వద్ద ఇంటర్నేషనల్ స్కూల్ వరకు 2 కోట్ల 60 లక్షలతో, గోవిందాపురం నుండి వల్లాపురం వరకు 3 కోట్ల 40 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జానకీపురం గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రాపల్లి గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, 15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి ఉదయం ముష్టి కుంట్ల గ్రామంలో 59 లక్షలతో అంతర్గత సెమెంట్ రోడ్లకు, బోనకల్ లో శాంతి నిలయం వద్ద 19.45 లక్షలతో శాంతి నగర్ నుండి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వరకు, భూక్యా సైద నాయక్ ఫీల్డ్ నుండి హిందూ, ఎస్సీ స్మశానవాటిక వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, శాంతి నిలయంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ పిల్లలకు తినిపించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులతో మాట్లాడి విద్యా బోధన, అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయం ప్రక్కన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్త్రీ టీ పాయింటును ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపల్లీలో లిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,రెండు లక్షల రుణాలు రైతులందరికీ రుణమాఫీ క్రింద నిధులు జమ చేశామని, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందిందని అన్నారు. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు కాకపోతే వెంటనే జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, శాంతి నిలయం సిస్టర్స్ ఆల్ఫీ, బిజిలి, జోస్ఫిన్, రోశా, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రతిపాదిత రైల్వే లైన్ సమస్య తీవ్రం



-ఢిల్లీ దాకా తీసుకెళ్లిన ఖమ్మం ఎంపీ రామ సహాయం

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే మంత్రికి వినతి

-పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చాల్సిందే..

-డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి

-ప్రత్యామ్నాయంగా డోర్నకల్ - వెన్నారం, మన్నెగూడెం.మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి

-ప్రత్యామ్నాయ మార్పులు సూచించిన లోక్ సభ సభ్యులు రఘురాం రెడ్డి

**పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన కొత్త రైల్వే లైన్ల కారణంగా ఇక్కడి ప్రజలు, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుండడంతో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి స్పందించి.. ఈ అంశాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీల బృందంతో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే.. పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదిత కొత్త రైల్వే లైన్లతో స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో.. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని తెలిపారు. ఈ ప్రాంతలో చాలా మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు చెందిన వారున్నారని, వ్యవసాయ భూములపై ??ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి దెబ్బతింటుందని వివరించారు. కేంద్ర రైల్వే మంత్రికి..ముఖ్యమంత్రితో కలిసి ఖమ్మం ఎంపీ వివరించిన ప్రధాన సమస్యలు. పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ - మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి - జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్- గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గం మీదుగా వెళ్లనుండడంతో ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో..భూ సేకరణతో రైతులకు తీవ్ర నష్టం. ఖమ్మంలో అదనంగా మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందనిఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(SUDA) సుడా పరిధిలో రూ.కోటి నుంచి రూ. 4 కోట్ల వరకు భూముల ధరలు ఉన్నాయని ఈ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్- వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు. మరిపెడ మోతే మీదుగా అయితే 19 కి. మీ. దూరం వ్యయభారం తగ్గుతాయిఆయా ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది. డోర్నకల్- మిర్యాలగూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గ0 మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ వెన్నారం.మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ. దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కేంద్ర రైల్వేమంత్రికి వివరించారు. అలాగే భూ సేకరణ వ్యయం బాగా తగ్గి ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలకు ఈ కొత్త రైల్వే లైన్ తో ఊతం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ విషయం పున:పరిశీలించాలని పాలేరు నియోజకవర్గ రైతులు, ప్రజల మేలుకోరి ప్రతిపాదిత రైల్వే లైన్లను తాను సూచించిన ప్రత్యామ్నాయం చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు. మల్లు రవి, సురేష్ శెట్కర్, పొరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, గడ్డం వంశీ, కడియం కావ్య, కుందూరు రఘువీర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కూసుమంచి మండల కన్వీనర్. రవి మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

-ఎంఎస్పి కూసుమంచి మండల కన్వీనర్ గా మందుల వీరభద్రం మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

**పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి అనుబంధ సంఘాల నూతన మండల కమిటీల సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా కూసుమంచికి చెందిన గోపి రవి మాదిగ,ఎంఎస్పి కూసుమంచి మండల కన్వీనర్ గా వెంకట్రాంపురం కి చెందిన మందుల వీరభద్రం మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఎంఎస్పీ సీనియర్ నాయకులు పగిడి కత్తుల ఈదయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, ఎంఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై నూతన మండల కన్వీనర్ కమిటీ ఎన్నిక నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు అంతా ఏకమై సత్తా చాటాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు వచ్చే నెల జనవరి లో హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు - వెయ్యి గొంతుల మరో ఉద్యమానికి అందరూ సంసిద్ధం కావాలని,నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలిపారు, ఎమ్మార్పీఎస్ కూసుపంచి మండల కో-కన్వీనర్లుగా రాయబారపు కిషోర్,జిల్లా నాగరాజు,ఇరుగు రామయ్య, పెరేల్లి ఉపేందర్,కొండ ఉపేందర్,జానకి రాము, ఎన్నికయ్యారు,






ఎంఎస్పి కూసుమంచి మండల కో-కన్వీనర్లుగా పేరెల్లి వినయ్, చెరుకుపల్లి మలుసుర్, కొమ్ము సుధాకర్ లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కులయ్య,కొమ్ము రోశయ్య, ఎంజేఎఫ్ పాలేరు డివిజన్ అధ్యక్షులు మట్టే దేవేందర్, ఎంజెఎఫ్ కూసుమంచి మండల సభ్యులు కొండ శ్రీనివాసరావు,ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పగిడి కత్తుల వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పులిపాటి వెంకన్న,గోపే మల్లేశం,మల్లికార్జున్,పేరెల్లి శ్రీహరి,అశోక్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో నూతన డైట్ మెనూను ప్రారంభించిన మట్టా







-విద్యార్థులతో కలిసి సహంపక్తి భోజనం
-సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని హాస్టల్స్, స్కూల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తాం
-విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజన, వసతి సదుపాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం
-నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లను సహించం
-డాక్టర్ మట్టా దయానంద్

పెనుబల్లి, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలంలోని లంకపల్లి, అడవిమల్లెల గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన డైట్ మెనూను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. లంకపల్లి ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ స్కూల్, అడవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు నూతన డైట్ మెనూను పథకాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని లతో మరియు ఉపాధ్యాయులు తో ప్రభుత్వ ఉద్యోగులు తో కలిసి మట్టా దయానంద్ సహంపక్తి భోజనం చేసారు. దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యకు మరియు హాస్టల్ వసతి, భోజన సదుపాయాలకు పెద్ద పీఠ వేస్తుంది అని విద్యార్థిని, విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండాలి అని పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందని తెలిపారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలబై శాతం కాస్మోటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మట్టా దయానంద్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. నూతన డైట్ మెనూ ద్వారా విద్యార్థి ని, విద్యార్థులకు పోషకారం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని హాస్టల్స్ ను, స్కూల్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాము అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు విద్యార్థిని విద్యార్థుల తరుపున ధన్యవాదములు తెలిపారు. కాంట్రాక్టర్లు హాస్టల్స్ లో నాణ్యత, శుభ్రమైన, పోషక భోజనం అందించాలి అని, లేనియడల వారిపై ఖటినమైన ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి, కల్లూరు ఏయంసీ నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్.యస్.యు.ఐ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

-బైకులు 2, సెల్ ఫోన్ 2, 111.29. గ్రాముల గంజాయి స్వాధీనం.

సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.



గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సంఘటన సత్తుపల్లి పట్టణ పరిధిలోని వేంసూర్ రోడ్డు నందు శుక్రవారం చోటు చేసుకుంది, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సత్తుపల్లి వేంసురోడ్ లో మెట్ట ఆంజనేయ స్వామి గుడి వద్ద గల కందిమళ్ళ కృష్ణారావు మామిడి తోటలో, యువకులు గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు,శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు దాడులు నిర్వహించగా, నలుగురు యువకులు పట్టు బడ్డారు. ఇద్దరు యువకులు పరారీలో ఉన్నారు, పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా వారి వద్ద నుంచి 111.29. గ్రాముల గంజాయి, విలువ 2782/- 2 బైకులు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారి లో సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఆరుమల్ల తరుణ్ కుమార్, సిద్ధారం గ్రామానికి చెందిన జగం అఖిల్, రేజర్ల గ్రామానికి చెందిన కలపాల రాంబాబు, ఎన్టీఆర్ కాలనీకి చెందిన షేక్ ఇబ్రహీం, పట్టుబడగా రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరి సింహాద్రి అలియాస్ సందీప్, వేంసూరు మండలం లింగ పాలెం గ్రామానికి చెందిన శ్రీనాథ్, పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టంలో భాగంగా,ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్న, అమ్మినా, గంజాయి పీల్చిన వారిపై పిడి కేసులు నమోదు చేయునున్నట్లు ఏసీపీ తెలిపారు, ఈ కేసు లో సహకరించిన పట్టణ సీఐ టీ .కిరణ్, ఎస్ ఐ ,పి రఘు, పలువురు పోలీస్ సిబ్బందిని ఏసీపి అభినందించారు.

# ప్రముఖ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం

-న్యాయవాద వృత్తిలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న టెంకటి వెంకటేశ్వర్లు కు ప్రజా సంఘాల అభినందనలు
-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శీను
-టెంకటి వెంకటేశ్వర్లు లాంటి న్యాయవాదులే నేటి తరానికి ఆదర్శం న్యాయవాదులు తుషాకుల లింగయ్య, ముమ్మడి సతీష్
-వామపక్ష భావజాలమే నన్ను న్యాయవాదిగా నడిపించింది




తిరుమలయపాలెం, డిసెంబర్ 14, ప్రజా జ్యోతి :



న్యాయవాద వృత్తిలో ఉంటూ, సమాజానికి తన వంతు సహకారం చేస్తూ 30 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రముఖ న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు కు భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అభినందనలు తెలియజేశారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ వెంకటేశ్వర్లు మంచి న్యాయవాదిగా కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడ్డారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. పేదవారిని అక్కున చేర్చుకోవడం వెంకటేశ్వర్లు చిన్నప్పుడు విద్యార్థి ఉద్యమం నుంచి నేర్చుకున్నారని అని గుర్తు చేశాడు. డబ్బులు లేకుండా వాదించే న్యాయవాదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. వెంకటేశ్వర్లు అంటే న్యాయవాదులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తుషాకు లింగయ్య, ముమ్మడి సతీష్ లు మాట్లాడుతూ టెంకటి వెంకటేశ్వర్లు లాంటి న్యాయవాదులే మాకు ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈ మండలానికి పిండిప్రోలు గ్రామానికి పేరు తెచ్చిన న్యాయవాది వెంకటేశ్వర్లు అని అన్నారు. ఈ సందర్భంగా టెంకటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈరోజు 30 వసంతాలు పూర్తి చేసుకోవడం, సంఘంలో మంచి గౌరవం రావటానికి కారణం అలాంటి విద్యార్థి ఉద్యమమైనని, వామపక్ష భావజాలంమే నన్ను ముందు నడిపిందని ఆయన సందర్భంగా అన్నారు. ఈరోజు న్యాయవాదిగా ఇంత మంచి పేరు తెచ్చుకోవడానికి కారణం ఆనాడు విద్యార్థి దశలో నేర్చుకున్న విద్య అని అన్నారు. ఈ 30 సంవత్సరాల్లో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంగిరేకుల నరసయ్య, నెర్సుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, కొలిచలం స్వామి, పద్మనాభుల సుధాకర్, డివైఎఫ్ఐ నాయకులు దాసరి మహేందర్, కొమ్ము నాగేశ్వరరావు, జిఎంపిఎస్ నాయకులు లింగస్వామి, బాబు, మహిళా సంఘం నాయకురాలు అల్లి యశోద తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ధనుర్మాస వ్రతంప్రారంభం

సత్తుపల్లి డిసెంబర్14 ప్రజా జ్యోతి.



గోదాదేవి శ్రీకృష్ణుని ప్రార్థన చేస్తూ ఆయనను భర్తగా పొందాలని,ఆ గోదాదేవి చేసిన వ్రతమునకు ధనుర్మాస వ్రతము, ఈ కలియుగంలో చక్కటి శ్రద్ధతో, భగవంతుడిని ప్రేమతో ఏది కోరినా అందిస్తాడు. ఇస్తాడు అని నిరూపించిన టువంటి తల్లి గోదాదేవి, ఆ తల్లి ఆచరించి చూపించినటువంటి ఆ ధనుర్మాస వ్రతం యావత్ మానవాళికి ఆదర్శప్రాయం,అని అలాంటి ధనుర్మాస వ్రతాన్ని రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉపన్యాస రత్న,శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి చే.. సోమవారం నుంచి 13 జనవరి 2025 వరకు నెల రోజులపాటు ధనుర్మాస వ్రతం తో పాటు,శ్రీకృష్ణ దీక్ష కూడా ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు శ్రీ ఒగ్గు పుల్లారెడ్డి ,భీమిరెడ్డి నరసింహారెడ్డి, శ్రీమతి వసంతలక్ష్మి,గొర్ల చెన్నారెడ్డి, చింతల వెంకటరామిరెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి,కొప్పుల రాఘవరెడ్డి మొదలైన వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యొక్క అనుగ్రహాన్ని,శ్రీ సీతారామచంద్ర స్వామి వారి యొక్క అనుగ్రహాన్ని పొందవలసిందిగా కోరుచున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి మనోజ్ కుమార్



పాలేరు డిసెంబర్14 ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా కమిటీ సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గ ప్రసాద్ అధ్యక్షతన ఏకగ్రీవంగా సాంస్కృతిక విభాగ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆటపాటలతో ఉద్రూతలుగించి కాంగ్రెస్ పార్టీ కోసం జైలు జీవితాన్ని గడిపిన కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాళ్లపల్లి మనోజ్ కుమార్ నీ ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది . అనంతరం నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గ ప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తన నియామకాన్ని ప్రకటించిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వల దుర్గాప్రసాద్ కు తాళ్లపల్లి మనోజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపి తనపై ఉంచిన బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు. కూసుమంచి మండలంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తాళ్లపల్లి మనోజ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు



**-పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం**

**-5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం**

**-తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి**

తిరుమలాయపాలెం డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలబై శాతం కాస్మోటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీ ఓ సూర్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లపునేని ప్రతాప్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల నాయకులు మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, పోట్ల కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, షేక్ నజీర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

